RNI NO TGTEL/25/A3369

సమస్త ప్రక్షాళనం

తెలుగు దినపత్రిక

ప్రచురణ : సంగారెడ్డి, సంపుటి : 01 సంచిక : 186 ఎడిటర్ : జె. భాస్కర్, మంగళవారం 03-11-2026 పేజీలు : 04 వెల : 2/-

రోగాలు కొనుక్కుంటున్న భాగ్యనగరవాసులు

- ఎలుక రెట్టలు, కుళ్ళిన మాంసం
- షాగౌస్ సహా 14 రెస్టారెంట్ల లైసెన్సులు రద్దు!
- గోల్కొండ, చార్మినార్ జోన్లలో ఏకకాలంలో భారీ తనిఖీలు
- కుళ్ళిపోయిన కూరగాయలు, ఫంగస్ పట్టిన ఆహార పదార్థాలు



హైదరాబాద్ : హైదరాబాద్ మహానగరంలో ఆహార ప్రియులకు ఇది చేదు వార్తనే. నగరంలోని చాలా హోటల్స్, రెస్టారెంట్లలో ఆహార కల్తీ జరుగుతున్నట్లు ఆహార భద్రతా విభాగం గుర్తించింది. నాణ్యత లేని ఆహారాన్ని, గడువు తీరిన పదార్థాలను వినియోగిస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నట్లు టాస్క్ ఫోర్స్ తనిఖీల్లో బయటపడింది. గడువు తీరిన పాల ప్యాకెట్లను తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని, బూజుపట్టిన మాంసాహారంతో బిర్యానీలు వండుతున్నారని, వంట గదుల్లో కనీస నిబంధనలు పాటించకుండా ఆహారాన్ని తయారు చేస్తున్నట్లు నిర్ధారించారు. 10 చోట్ల తనిఖీలు చేస్తే 4 చోట్ల గడువు తీరిన ఆహార పదార్థాలే ఉన్నట్లు జీహెచ్ఎంసీ టాస్క్ ఫోర్స్ అధికారులు గుర్తించారు.

2

"దేవా" నీ శాఖకు దిక్కేది?

- "కొండా" రాజీనామా తర్వాత భర్తీ చేయని మంత్రి పదవి
- దేవాదాయ శాఖలో ఇష్టారాజ్యం
- వేద పాఠశాలల నిధులు కైంకర్యం
- మంత్రిగా వ్యవహరిస్తున్న సలహాదారుడు..
- శాఖ పోస్టింగుల్లో భారీ లావాదేవీలు
- వేదపండితుల పోస్టులను రూ.20 లక్షలకు బేరం
- వేములవాడ ప్రాభవాన్ని దెబ్బతీసేలా నిర్మాణాలు



హైదరాబాద్ : దేవాదాయ శాఖకు మంత్రి లేరు.. కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించిన తర్వాత ఆమె స్థానంలో మరెవరికీ దేవాదాయ శాఖ బాధ్యతలు అప్పగించలేదు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ శాఖను తన వద్ద పెట్టుకున్నారు. శాఖకు సంబంధించిన చిన్నచిన్న ఫైళ్లను తన వద్దకు తీసుకొనిరావద్దని, పెద్ద పైళ్లు మాత్రమే తాను చూస్తానని సీఎం చెప్పడంతో అధికారులకు ఏం చేయాలో పాలుపోవడం లేదు. దీంతో ఆ సలహాదారు గతం కంటే ఎక్కువగా మొత్తం శాఖలో అంతా తానే అయి వ్యవహరిస్తున్నారు.

ఎస్ఐఆర్, ఈవీఎంపై చర్చకు సిద్ధం - హైదరాబాద్ నుంచి అమిత్‌షా సవాల్

- తెలంగాణ నుంచి కూడా కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి: అమిత్ షా
- తెలంగాణను కాంగ్రెస్ ఏటీఎంగా మార్చుకుందని ఆరోపణ
- 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూలు చేస్తున్నారని వ్యాఖ్య
- ఆరు గ్యారెంటీలు అమలు కావడం లేదని విమర్శ
- ఈవీఎంలపై రాహుల్ గాంధీ వైఖరిని ప్రశ్నించిన షా
- తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా



2లో



2లో

అర్నబ్' తుపానుతో పోలిస్తే 'మురసు' తీవ్రత తక్కువే.. అయినా అప్రమత్తంగా ఉండాలి

- బంగాళాఖాతంలో మురసు తుపాను
- ఈ రాత్రికి తీరం తాకుతుందని నివేదికలు
- పలు కోస్తా జిల్లాల్లో నేటిరాత్రి నుంచి భారీ వర్షాల హెచ్చరిక
- మరోసారి ఆర్టీజీఎస్ లో చంద్రబాబు సమీక్ష
- 45 వేల మంది సిబ్బందిని అప్రమత్తం చేసిన సీఎం
- బుడమేరు, ప్రకాశం బ్యారేజీకి భారీ వరద ప్రవాహం అంచనా
- ప్రాణ నష్టం నివారించడమే లక్ష్యమని అధికారులకు ఆదేశం

పిగ్లీపూర్ భూములు పిండుకుంటున్నారు!!!

- అందినకాడికి దోచుకున్న అధికారులు.. ప్రజాప్రతినిధులు
- పిగ్లీపూర్‌లో అప్పనంగా ప్రభుత్వ స్థలాల పంపిణీ
- నిషేధిత జాబితా భూములూ రిజిస్ట్రేషన్ • రూ. 600 కోట్ల విలువైన
- 188 ఎకరాలు స్వాహా • నిషేధిత జాబితా భూములకూ ..రిజిస్ట్రేషన్లు

హైద్రాబాద్: రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం పిగ్లీపూర్ గ్రామంలో వందల కోట్లు విలువ చేసే ప్రభుత్వ, సీలింగ్, భూదాన్ భూములు అధికారుల ధనదాహానికి అన్యాక్రాంతమయ్యా యి. ఏకంగా సుమారు రూ. 600 కోట్ల విలువైన 188 ఎకరాలు పరులపరమయ్యాయి. పిగ్లీపూర్‌తో పాటు వివిధ గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూములను అధికారులు లంచాల మోజులో పడి రియల్టర్లు, రాజకీయ నాయకులకు అప్పనంగా పంచిపెట్టారు. నిషేధిత జాబితా భూములనూ రిజిస్ట్రేషన్లు చేయడం గమ నార్హం. ఈ వ్యవహారంలో ఉన్నతాధికారులు జోక్యం చేసుకోకపోవడంతో కోట్ల రూపా యల విలువ చేసే భూములు ఇతరుల పరమవుతున్నాయి.




2

జాయింట్ సర్వేను స్వయంగా పర్యవేక్షిస్తా



- సచివాలయంలో రెవెన్యూ, ఫారెస్ట్ విభాగాలు, సర్వే, సెటిల్‌మెంట్ అధికారులతో మంత్రి సమీక్ష చేశారు.
- రెవెన్యూ, అటవీ భూముల సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారాలపై చర్చించారు.

రాష్ట్రంలో రెవెన్యూ, అటవీ భూముల సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సచివాలయంలో రెవెన్యూ, ఫారెస్ట్ విభాగాలు, సర్వే, సెటిల్‌మెంట్ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ, అటవీ భూముల సరిహద్దు వివాదాలకు మిగతా 2లో



2లో

పశ్చిమాసియా సంక్షోభంలోనూ- భారత్ ఆర్థికవృద్ధి బలంగా ఉంది

- గడిచిన పదేళ్లలో పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని పెంచుకోకపోయి ఉంటే మిగతా దేశాల కంటే భారత్ మరింత తీవ్రమైన ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కొని ఉండేదని మోదీ పేర్కొన్నారు.

ఎన్నికల సంఘం అధికార పార్టీకి కొమ్ముకాయడం దారుణం



2లో

- పులివెందులలో 70 బూత్‌లలో ఏజెంట్లను తరిమేశారని ఆరోపణ
- 4 బూత్‌లలో రీపోలింగ్ పెట్టడం కంటితుడుపు చర్య అని విమర్శ
- ఎన్నికల అక్రమాలపై న్యాయపోరాటం చేస్తామని స్పష్టం

ఓబీసీ గణనపై తీర్మానం చేయండి: సీఎం రేవంత్‌కు కవిత బహిరంగ లేఖ



2లో

- ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని డిమాండ్
- జనగణనలో ఓబీసీ కులగణనపై తీర్మానం చేయాలని విజ్ఞప్తి
- ఆదివాసీల మతానికి ప్రత్యేక కాలమ్ చేర్చాలని సూచన

రోడ్డు నిర్మాణ పనులు చేస్తుండగా కరెంట్ షాక్

- 8 మంది కూలీలు మృతి

- రాజస్థాన్‌లోని ఝున్‌ఝును వద్ద జరిగిన రోడ్డు నిర్మాణపనుల్లో ఘోర ప్రమాదం జరిగింది

రాజస్థాన్‌లో ఘోర ప్రమాదం జరిగింది. ఝుంఝునూ జిల్లాలో రోడ్డు నిర్మాణ పనులు చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై ఎనిమిది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఉదయ్‌పుర్‌వాటి ప్రాంతంలోని ఛాపోలీ గ్రామంలో ఈ దుర్ఘటన జరిగింది. ఈ ఘటనకపై మిగతా 2లో



రోగాలు కొనుక్కుంటున్న భాగ్యనగరవాసులు

ప్రపంచ వ్యాప్తంగా చారిత్రకంగా, సాంస్కృతికంగా ఎంతో గుర్తింపు దక్కించుకున్న హైదరాబాద్ మహానగరం, ఆహారం విషయంలో అబాసుపాలవుతోంది. భాగ్యనగరంలో ఆహార కల్తీకి అడ్డూ అదుపు లేకుండా పోతోంది. ఇప్పటికే నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో గణాంకాల ప్రకారం ఆహార కల్తీలో మొదటి స్థానంలో ఉన్న హైదరాబాద్ ఆహార ప్రియులకు సుచి, శుభ్రతతో కూడిన ఆహారాన్ని అందించలేక చెడ్డపేరు తెచ్చుకుంటోంది. ఈ పరిస్థితిని మార్చేందుకు జీహెచ్ఎంసీ కమిషనర్, రాష్ట్ర ఆహార భద్రత విభాగం కమిషనర్ నగరంలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు.

భాగ్యనగరంలో బిర్యానీ, చాయ్, రుచికరమైన వంటకాల కోసం నిత్యం వేలాది మంది క్యూ కట్టే ప్రముఖ హోటళ్లు, రెస్టారెంట్ల అసలు బండారం ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక దాడుల్లో బట్టబయలైంది. టీజీ సేఫ్ విభాగం ఫుడ్ సేఫ్టీ అధికారులు, పోలీసులతో కూడిన 22 ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు గోల్కొండ, చార్మినార్ జోన్లలో ఏకకాలంలో భారీ తనిఖీలు చేపట్టాయి. ఈ ఆపరేషన్‌లో నగరంలో అత్యంత పేరుగాంచిన షాగౌస్, హోటల్ నయాబ్, మెహఫిల్, సొహైల్ వంటి రెస్టారెంట్ల వంటగదుల్లో కనిపించిన దృశ్యాలు అధికారులనే నివ్వెరపరిచాయి.

ప్రజల ఆరోగ్యాన్ని గాలికొదిలేసి తీవ్రమైన అపరిశుభ్రత, నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడిన మొత్తం 14 ప్రముఖ రెస్టారెంట్ల ఎఫ్ఎస్-ఎస్ఏఐ లైసెన్సులను అధికారులు తక్షణమే సస్పెండ్ చేస్తూ, వాటి కార్యకలాపాలను వెంటనే నిలిపివేయాలని కఠిన ఆదేశాలు జారీ చేశారు. తనిఖీల సందర్భంగా ప్రముఖ హోటళ్ల వంటగదుల్లో



వెలుగుచూసిన పరిస్థితులు భయానకంగా ఉన్నాయి. కుళ్ళిపోయిన కూరగాయలు, ఫంగస్ పట్టిన ఆహార పదార్థాలు, ఎక్స్‌పైరీ అయిపోయిన సరుకులను యథేచ్ఛగా వినియోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. పచ్చి మాంసాన్ని, శాకాహార వంటకాలను నిబంధనలకు విరుద్ధంగా ఒకేచోట నిల్వ ఉంచడం, ఒకసారి వాడిన నూనెనే మళ్లీ మళ్లీ మరిగిస్తూ వంటలు చేస్తుండటం బయటపడింది. అన్నింటికంటే దారుణంగా.. వంటగదుల్లో ఎలుక రెట్టలు, బొద్దింకలు, ఈగలు స్వైరవిహారం చేస్తుండగా, కొన్నిచోట్ల కిచెన్లలో పిల్లులు తిరుగుతున్నట్లు అధికారులు నివేదికలో పేర్కొన్నారు. మురుగునీటి నిల్వలు, గ్రీజుతో పేరుకుపోయిన చిమ్నీలు, చితికిపోయిన ఫ్లోరింగ్ నడుము.. సిబ్బంది కనీసం ఆప్రాన్లు, హెయిర్‌నెట్స్ కూడా ధరించకుండా ఆహారాన్ని తయారు చేస్తున్నారు. లైసెన్సులు రద్దయిన 14 రెస్టారెంట్లలో శాలిబండలోని షాగౌస్ కేఫ్, నయాపూల్ హోటల్ నయాబ్, సంతోష్‌నగర్ లక్కీ రెస్టారెంట్, దిల్సుఖ్‌నగర్ మెహఫిల్, మలక్‌పేట్ సొహైల్ రెస్టారెంట్‌లతో పాటు టోలిచౌకి, సంతోష్ నగర్‌లలోని శ్రీ రాఘవేంద్ర ఉడిపి వెజ్ హోటళ్లు, గుడిమల్కాపూర్‌లోని శ్రీ బాలాజీ ఫ్యామిలీ ధాబా, సిద్ధిఖ్ కబాబ్ సెంట్రల్ కిచెన్, టోలిచౌకి అల్బాబా, మాసబ్ ట్యాంక్ డైన్ హిల్, ఎంజేఆర్ రోడ్డులోని అక్షయ టిఫిన్స్, వెంకటేశ్వర హోటల్, రేతిబౌలిలోని అజీబో రాయల్ అరేబియన్ రెస్టారెంట్లు ఉన్నాయి. ఇవన్నీ తక్షణమే తమ కార్యకలాపాలను నిలిపివేయాల్సిందేనని అధికారులు తేల్చిచెప్పారు. అలాగే, ఇంజిన్ బౌలిలోని ప్రతిష్టాత్మక తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్, శాలిబండ పిస్తా హౌస్, చార్మినార్‌లోని హోటల్ సబ్జీ, మండి ఎట్ 36 అరేబియన్ కిచెన్, సంతోష్‌నగర్ స్వీకార్ హోటల్, మాసబ్ ట్యాంక్ గోల్కొండ హోటల్ అండ్ రిసార్ట్స్, టోలిచౌకి ఇంపీరియల్ మల్టీక్యూసిన్ రెస్టారెంట్, బజార్‌ఘాట్ తైబా బేకరీలకు షోకాజ్ నోటీసులు జారీ చేసి వివరణ కోరారు.

ఎస్ఐఆర్, ఈవీఎంపై చర్చకు సిద్ధం - హైదరాబాద్ నుంచి అమిత్‌షా సవాల్

కాంగ్రెస్ పార్టీ ఓటు బచావో ర్యాలీలపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా విమర్శలు గుప్పించారు. ఈవీఎంల ద్వారా తాము గెలిస్తే తెలంగాణలో కాంగ్రెస్ ఎలా గెలిచేదని నిలదీశారు.ఎస్ఐఆర్, ఈవీఎంపై చర్చకు సిద్ధమని, హైదరాబాద్ నుంచి సవాల్ విసురుతున్నానని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈవీఎంల ద్వారా తాము గెలిస్తే తెలంగాణలో కాంగ్రెస్ ఎలా గెలిచేదని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ ఓటు బచావో ర్యాలీలపై అమిత్ షా విమర్శలు గుప్పించారు. హైదరాబాద్‌లో పార్టీ నిర్వహించిన బీజేపీ మహాపాదయాత్రలో ఆయన ఉత్సాహంగా పాల్గొన్నారు. నిజాం కాలేజీ నుంచి ప్రారంభమైన ర్యాలీ మొజాంజాహీ మార్కెట్ వరకు సాగింది. కిలోమీటరున్నర దూరం పాదయాత్రలో అమిత్ షా ఉత్సాహంగా పాల్గొన్నారు. అడుగడుగునా కార్యకర్తలకు వందనం చేస్తూ, వారిని ఉత్సాహపరుస్తూ ముందుకు సాగారు. ఈ యాత్రలో అమిత్ షాతో పాటు కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు, బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. మొజాంజాహీ మార్కెట్ వద్ద బీజేపీ బహిరంగ సభలో అమిత్ షా మాట్లాడుతూ కాంగ్రెస్ తీరు ఆగ్రహం వ్యక్తం చేశారు.

తెలంగాణలో బీజేపీ సర్కారు రావాలా? వద్దా? అని కార్యకర్తలను అడిగారు. తెలంగాణలో కాంగ్రెస్ సర్కారును గద్దె దించేందుకు సంకల్పం తీసుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, అరాచకత్వాన్ని అంతం చేయాలని పిలుపునిచ్చారు. నిజాం మెడలను సర్దార్ పటేల్ వంచబట్టే హైదరాబాద్ విముక్తి పొందిందని గుర్తుచేశారు. కాంగ్రెస్‌ది ఓటు బచావో ర్యాలీ కాదని, చొరబాటుదారులను కాపాడే ర్యాలీ అని అమిత్ షా వ్యాఖ్యానించారు. రాహుల్, రేవంత్ రెడ్డి ఎంత ప్రయత్నించినా చొరబాటుదారులకు ఓటు దక్కనివ్వబోమని స్పష్టం చేశారు. చనిపోయిన వారి ఓట్లు తొలగించాలా? వద్దా?, ఓటరు జాబితాను ప్రక్షాళన చేయాలా? వద్దా?, కోటికి పైగా ఉన్న నకిలీ ఓట్లు తొలగించాలా? వద్దా? అని అమిత్ షా ప్రశ్నించారు.

"ఈవీఎంల ద్వారా మేము గెలిస్తే తెలంగాణలో కాంగ్రెస్ ఎలా గెలిచింది. కేరళ, తమిళనాడులో బీజేపీయేతర ప్రభుత్వాలు ఎలా ఏర్పడ్డాయి. కాంగ్రెస్ పార్టీని దేశమంతా ఛీకొడుతోంది. కాంగ్రెస్ పదేళ్ల పాలనలో రూ.12 లక్షల కోట్ల అవినీతి జరిగింది. మోదీ పరిపాలనలో ఒక్క అవినీతి ఆరోపణ లేదు. కాంగ్రెస్ పార్టీ వెంటిలేటర్‌పై ఉంది. ఇలాంటి పార్టీ మోదీతో పోటీపడుతుందా?. అనేక రాష్ట్రాల్లో దశాబ్దాలుగా కాంగ్రెస్ అధికారంలోకి రాలేదు. వెంటిలేటర్‌పై ఉన్న కాంగ్రెస్ మోదీతో పరుగుపందెంలో పాల్గొనగలదా?. దేశం నుంచి మెల్లగా కాంగ్రెస్ దూరం అవుతోంది"

"దేవా" నీ శాఖకు దిక్కేది?

ప్రత్యేకించి దేవాలయాల పునరుద్ధరణకు సంబంధించిన వ్యవహారాల్లో మితిమీరిన జోక్యం చేసుకుంటున్నారని దేవాదాయ ఉద్యోగులు చెప్తున్నారు. రెండురోజుల క్రితం ఉత్తర తెలంగాణలోని ఒక ఆలయ పునరుద్ధరణ పనుల సమీక్షా సమావేశంలో ఆయనే మంత్రి అన్నట్టుగా వ్యవహరించారని, దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల సమక్షంలో వారిని మాట్లాడనీయకుండా తానే నిర్మాణదారులకు సూచనలు చేశారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

అనలు సలహాదారు చేయవలసిన పనులేంది? : ఆయన చేస్తున్నదేందనే చర్చ ఆ శాఖలో పెద్దఎత్తున నడుస్తున్నది. గతంలో ఎప్పుడూ ఈ పోస్టు లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈయన కోసం ప్రత్యేకంగా పోస్టు సృష్టించి దేవాదాయ శాఖపై పెత్తనానికి అవకాశం కల్పించారని ఉద్యోగుల్లో చర్చ జరుగుతున్నది.

పోస్టింగుల్లో భారీ లావాదేవీలు: దేవాలయాల్లో ఇటీవల చేపట్టిన పోస్టింగుల్లో భారీ స్థాయిలో లావాదేవీలు జరిగి లక్షల రూపాయలకు పోస్టులు అమ్ముకున్నారనే ఆరోపణలొచ్చాయి. అందులో ప్రధానంగా సలహాదారు తనకు సంబంధించిన ఓ తమిళనాడు ప్రాంతానికి చెందిన హైదరాబాద్‌లో వేదపాఠశాల నిర్వహిస్తున్న వ్యక్తికి పరీక్షాధికారిగా అవకాశమిచ్చి అతని కనుసన్నల్లో మొత్తం పోస్టింగులు జరిగేలా వ్యవహరించారనే చర్చ అప్పట్లో నడిచింది. చాలా దేవాలయాల్లో వేదపండితుల పోస్టులను రూ.20 లక్షలకు బేరం పెట్టారని, ఈ విషయంలో దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు బాధ్యులెవరో తెలిసినా, సాక్ష్యాలు తమ వద్ద ఉన్నా ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉన్నారంటే అందుకు కారణం ఈ సలహాదారేనని ఆలయవర్గాలు మాట్లాడుకుంటున్నాయి. మరీ ముఖ్యంగా ఇటీవల బ్రాహ్మణ పరిషత్ నుంచి వేద పాఠశాలలకు నిధులు విడుదల చేసిన సందర్భంలోనూ సదరు వేద పాఠశాల నిర్వాహకుడికి రూ.పదిహేను లక్షల నుంచి ఇరవై లక్షలకుపైగా నిధులు ఇచ్చినట్టు తెలిసింది. తెలంగాణ ప్రాంతంలో నిర్వహిస్తున్న వేద పాఠశాలలకు మాత్రం కేవలం వేల రూపాయల్లోనే సహకారం అందించారని వేద పాఠశాలల నిర్వాహకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

స్థపతుల్ని కాదని.. కాంట్రాక్టర్లతో కుమ్మక్కై! : కంచి, శృంగేరీ పీఠాల కు ఈ సలహాదారు దేవాదాయ శాఖ ఖర్చుతోనే నెలలో ఐదారుసార్లు వెళ్తూ, అక్కడి వారితో సంప్రదింపులు జరుపడం, మరీ ముఖ్యంగా కాంట్రాక్టర్లు, ఆర్కిటెక్‌లను వెంటబెట్టుకొని వెళ్లి చర్చిస్తున్నారట. దేవాలయాల నిర్మాణంలో కీలక పాత్ర దేవాదాయ శాఖ స్థపతులది కాగా, వారికి సంబంధం లేకుండా వారి ప్రమేయమే లేకుండా అంతా తానే అయి, కాంట్రాక్టర్లతో కుమ్మక్కై మొత్తం ఆలయాల పునర్నిర్మాణాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారంటూ బొగ్గులకుంటలోని ఆ శాఖ ప్రధాన కార్యాలయంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. బాసర, కాళేశ్వరం, వేములవాడ, జోగుళాంబ, భద్రాచలం, యాదాద్రి వేద పాఠశాల వంటి చోట్ల ఆలయాల పునరుద్ధరణ కార్యక్రమాలు జరుగుతున్నాయి.

వీటి విషయంలో స్థపతులు తమ అనుభవంతో ఆలయ వైభవానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యం దెబ్బతినకుండా ఆయా దేవాలయాల ఆగమాల ప్రకారం మార్పులు చేర్పులు, నిర్మాణ రీతులు తదితర అంశాలను కాంట్రాక్టర్లతో చర్చించాలి. కానీ, అటువంటి పరిస్థితి ఆయా దేవాలయాల నిర్మాణాల వద్ద కానీ, దేవాదాయ శాఖ వద్ద కానీ లేదు. నామమాత్రంగా కొన్నిచోట్లకు స్థపతిని తీసుకెళ్తున్నారే తప్ప, ఆయన నుంచి ఎలాంటి సలహాలూ తీసుకోవడం లేదు.

చాలాచోట్ల దేవాదాయ శాఖకు ప్రత్యేక ఇంజినీర్లు ఉన్నప్పటికీ వారిని కూడా ఈ పనుల్లో జోక్యం చేసుకోనీయడం లేదని దేవాదాయ ఉద్యోగులు చెప్పారు. ఈ సలహాదారుపై గతంలో అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నా తిరిగి వేల కోట్ల రూపాయల పనులపై ఆయన పెత్తనం ఉండటం వెనుక అంతర్యమేందని ధార్మికవేత్తలు ప్రశ్నిస్తున్నారు. కొన్ని మఠాలు, పీఠాలకు సంబంధించిన ఆస్తుల వ్యవహారంలో, కొన్ని ప్రజా సంబంధిత కార్యక్రమాల్లో ఈ సలహాదారు జోక్యంతో పెద్దఎత్తున కుంభకోణాలు జరిగాయని, ఒక దశలో ఒక పీఠానికి చెందిన పెద్ద వ్యక్తి కూడా పోలీసు కేసులో చిక్కుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని, అటువంటి వ్యక్తికి తిరిగి తెలంగాణలో ఆలయాల పునరుద్ధరణ పనులు ఎలా అప్పగిస్తారని గతంలో ఆయనతో పనిచేసిన వారు ప్రశ్నిస్తున్నారు. ఈ సలహాదారు వేదపండితుల పోస్టింగుల్లో చేయిపెట్టడానికి ఆ శాఖలో పనిచేస్తున్న ఒక కీలక అధికారి కారణమని వారు చెప్పారు.



కేవలం నిర్మాణాలు, బంగారు పనులపైనే దృష్టి కేంద్రీకరించి కోట్ల రూపాయలు తన ఖాతాలో వేసుకుంటారని, తెలంగాణలో కొత్తగా

వేములవాడ ప్రాభవాన్ని దెబ్బతీసేలా నిర్మాణాలు : దేవాలయాలపై పెత్తనమే కాకుండా పోస్టింగుల విషయంలో ప్యాట్నీ సెంటర్‌లోని ఒక ఆంజనేయస్వామి దేవాలయ అర్చకుడితో సాన్నిహిత్యం ఏర్పరుచుకొని తన వాటాతోపాటు దేవాదాయ శాఖలో ఒక కీలక అధికారికి, మరికొందరి వాటాలను ఈ సలహాదారే నిర్ణయించారట. మరోవైపు కాంట్రాక్టర్లతో మాట్లాడి ఒక్కోచోట ఒక్కోలా పని చేయిస్తున్నారని, వేములవాడలో స్థానిక కాంట్రాక్టర్లతో పనులు చేయిస్తూ ఆలయ ప్రాభవాన్ని దెబ్బతీసేలా నిర్మాణాలు జరుగుతున్నాయనే విమర్శలు ఉన్నాయి.

ఇదిలా ఉంటే బాసర, భద్రాచలం వంటి చోట్ల ఆయా ఆగమాల ప్రకారం జరుగాల్సి ఉండగా అవన్నీ తుంగలో తొక్కి తన ఇష్టారాజ్యంగా నిర్మాణ పనులు చేయిస్తున్నారని, తనకు సంబంధించి తన ప్రాంతం వాడైన ఆర్కిటెక్‌తో డిజైన్లు వేయించి తనకు నచ్చిన కాంట్రాక్టర్లతో పనులు చేయిస్తున్నారనే చర్చ జరుగుతున్నది. ఆలయాల నిర్మాణ రీతులు, వాటికి సంబంధించిన వ్యవహారాలు పర్యవేక్షించాల్సిన స్థపతులు దమ్మీగా మారడానికి కారణమైన ఈ సలహాదారు విషయంలో దేవాదాయ శాఖను తన వద్దనే అట్టిపెట్టుకున్న ముఖ్యమంత్రి అతనిని సమర్థిస్తారా? లేక అతని వ్యవహారశైలి, కార్యకలాపాలపై నిఘా వర్గాల నుంచి నివేదిక తెప్పించుకొని చర్యలు తీసుకుంటారా? అనేది వేచి చూడాలి.

ఎన్నికల సంఘం అధికార పార్టీకి కొమ్ముకాయడం దారుణం

రాష్ట్ర ఎన్నికల సంఘం ముఖ్యమంత్రి చంద్రబాబుకు తొత్తుగా మారిందని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌లో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన అక్రమాలే ఇందుకు నిదర్శనమని ఆయన 'ఎక్స్' వేదికగా విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన వ్యవస్థే అధికార పార్టీకి కొమ్ముకాయడం దారుణమని ఆయన మండిపడ్డారు.

పులివెందులలో 80 పోలింగ్ బూత్‌లకు గాను 70 చోట్ల తమ పార్టీ ఏజెంట్లను టీడీపీ గూండాలు అడ్డుకున్నారని జగన్ ఆరోపించారు. పోలీసుల సహకారంతోనే బయట ప్రాంతాల నుంచి వచ్చిన వారు దాడులకు పాల్పడి, తమ ఏజెంట్లను బూత్‌ల నుంచి బయటకు లాగేశారని తెలిపారు. ఓటర్ల స్లిప్పులు లాక్కొని, బూత్‌లను ఆక్రమించి రిగ్గింగ్, సైక్లింగ్‌కు పాల్పడ్డారని, వీటికి స్పష్టమైన వీడియో ఆధారాలున్నాయని పేర్కొన్నారు.

అయితే, 70 బూత్‌లలో అక్రమాలు జరిగితే, కేవలం 4 బూత్‌లలో మాత్రమే రీపోలింగ్‌కు ఆదేశించడం దారుణమని జగన్ అన్నారు. ఇది ప్రజలను మభ్యపెట్టే కంటితుడుపు చర్య కాదా అని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి వాటిని స్వేచ్ఛాయుత ఎన్నికలు అంటారా? అంటూ ఎన్నికల సంఘం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ తరహా ఘటనలు కేవలం పులివెందులకే పరిమితం కాలేదని, రాష్ట్రవ్యాప్తంగా జరిగాయని జగన్ తెలిపారు. కడప, తిరుపతి, కర్నూలు, గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం కార్పొరేషన్లతో పాటు మాచర్ల, కుప్పం, పుత్తూరు, నంద్యాల వంటి అనేక మున్సిపాలిటీల్లోనూ అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఈ అక్రమాలపై న్యాయపోరాటం చేస్తామని... గెలుపు ఆలస్యమైనా అంతిమంగా న్యాయం, ధర్మమే గెలుస్తాయని ఆయన పునరుద్ఘాటించారు.

జాయింట్ సర్వేను స్వయంగా పర్యవేక్షిస్తా

శాశ్వత పరిష్కారాలు తీసుకురావడానికి తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. సరిహద్దు వివాదాల వల్ల సామాన్య ప్రజలు, రైతులు ఏమాత్రం నష్టపోకూడదని రెండు విభాగాలు పూర్తి సమన్వయంతో జాయింట్ సర్వేలు నిర్వహించాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే సంకల్పంతో ముందుకు సాగుతోందని తెలిపారు. భూ వివాదాలు లేని తెలంగాణ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని తేల్చిచెప్పారు. రెవెన్యూ, ఫారెస్ట్ విభాగాలు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో సర్వేలు చేపట్టాలని, ఆ సర్వేలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ పద్ధతుల సాయంతో నిర్వహించి భూములకు స్పష్టమైన సరిహద్దులు గుర్తించాలని సూచించారు.

జాయింట్ సర్వేతో శాశ్వత పరిష్కారం.. ఖమ్మం, వరంగల్, అదిలాబాద్ ఉమ్మడి జిల్లాల్లో ఎక్కువ మొత్తంలో అటవీ భూములు ఉన్నాయని కొన్ని దశాబ్దాలుగా రెవెన్యూ, ఫారెస్ట్ విభాగాల మధ్య సరిహద్దు వివాదాలు ఉన్నాయని ప్రస్తావించారు. పట్టా భూములు, రెవెన్యూ, ఫారెస్ట్ భూముల మధ్య కూడా వివాదాలు ఉన్న దృష్ట్యా ఆయా అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని జాయింట్ సర్వేతో శాశ్వత పరిష్కారం చూపించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో భూముల వాస్తవ పరిస్థితులను పరిశీలించి రికార్డులు, మ్యాపులు, సర్వే వివరాలు సమగ్రంగా సరిపోల్చి వివాదాలకు తావులేకుండా స్పష్టమైన హద్దులు నిర్ధారించాలని సూచించారు.

క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కారం.. ఈ సమస్యలను ఒక శాఖపై మరొక శాఖ బాధ్యతగా నెట్టివేసే ధోరణి విడనాడాలని, పరస్పర సమన్వయంతో పరిష్కార దిశగా అడుగులు వేయాలని స్పష్టం చేశారు. గ్రామస్థాయి నుంచి మండల, జిల్లా, రాష్ట్రస్థాయి వరకు రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు నిరంతరం సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పరిష్కరించగలిగే సమస్యలు అక్కడే పరిష్కరించాలని, ఉన్నతస్థాయి నిర్ణయాలు అవసరమైన అంశాలు వెంటనే రాష్ట్రస్థాయికి నివేదించాలన్నారు.

రెండు శాఖల మధ్య సమన్వయం.. ఏళ్ల తరబడి వివాదాలు కొనసాగడం వల్ల రైతులు, భూయజమానులు ఇబ్బందులు పడుతున్న క్రమంలో ప్రజలకు న్యాయం జరిగేలా పారదర్శకంగా, వాస్తవ ఆధారాలతో సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా నిర్ణీత కార్యాచరణతో ముందుకు వెళ్లాలని మంత్రి సూచించారు.

ఓబీసీ గణనపై తీర్మానం చేయండి: సీఎం రేవంత్‌కు కవిత బహిరంగ లేఖ

జాతీయ జనగణనలో ఓబీసీల కులగణన చేపట్టేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు శాసనసభ, శాసనమండలి ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒక బహిరంగ లేఖ రాశారు.

ఓబీసీ కులగణనతో పాటు, ఆదివాసీల మతాన్ని నమోదు చేసేందుకు కూడా ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలని కోరుతూ తీర్మానాలు చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచినా, బీసీలకు వారి జనాభా దామాషా ప్రకారం ప్రయోజనాలు అందడం లేదని కవిత తన లేఖలో పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఓబీసీల జనాభాపై చట్టబద్ధమైన, అధికారిక గణాంకాలు లేకపోవడం వల్లే ఈ పరిస్థితి నెలకొందని ఆమె అభిప్రాయపడ్డారు. కులాల వారీగా లెక్కలు తేలితేనే వారికి సంక్షేమ ఫలాలు సరిగ్గా అందుతాయని స్పష్టం చేశారు.

అదేవిధంగా, ఆదివాసీల ప్రత్యేక జీవనశైలి, సంస్కృతి, ప్రకృతి ఆరాధనను దృష్టిలో ఉంచుకుని జనగణనలో వారి మతాన్ని నమోదు చేయడానికి ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ నుంచి ఇంటింటి జనగణన కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ తీర్మానాలను ఆమోదించాలని కవిత కోరారు.

పిగ్లీపూర్ భూములు పిండుకుంటున్నారు!!!

హైదరాబాద్ శివారుల్లోని అబ్దుల్లాపూర్‌మెట్ మండలం పిగ్లీపూర్ గ్రామంలో కోట్లాది రూపాయల విలువ చేసే 188 ఎకరాలను అధికారులు ఇష్టానుసారంగా పరులపరం చేశారు. అధికారులు ముడుపులకు అలవాటు పడి ఈ భూములను రియల్టర్లకు, రాజకీయ నాయకులకు బదలాయించారు. ప్రస్తుత మార్కెట్‌లో ఈ భూముల విలువ సుమారు 500కోట్లకు పైగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. పిగ్లీపూర్ గ్రామంలోని సర్వేనంబర్ 17/1/2/0లో 75 ఎకరాల భూదాన్ యజ్ఞ బోర్డుకు సంబంధించిన భూమి ఉంది. అలాగే, సర్వే నంబర్ 17/2లో 61ఎకరాల కారీజుఖాతా సర్కారీ భూమి ఉంది. సర్వేనంబర్ 17/3 నుంచి 17/18లో 53ఎకరాల సీలింగ్ సర్కారీ భూమి ఉంది. ఈ భూమితో పాటు 180 ఎకరాల పట్టా భూమి ఉంది. ఈ పట్టా భూమిని ఆసరాగా చేసుకుని అధికారులు సర్కారీ, భూదాన్, సీలింగ్ భూములపై కూడా రిజిస్ట్రేషన్లు జరిపారు. ఈ భూములు అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన తహసీల్దార్లందరూ కల్పవృక్షంగా భావించి రిజిస్ట్రేషన్లు చేశారు. పట్టా భూములు అడ్డం పెట్టుకుని ప్రభుత్వ, సీలింగ్, భూదాన్ భూములను కూడా రిజిస్ట్రేషన్లు చేశారు. దీంతో 188 ఎకరాలను గుట్టుచప్పుడు కాకుండా ఇతరులకు బదలాయించారు. ప్రస్తుతం ఈ భూమిని ఎవరికి వారే ప్లాట్లుగా మార్చి విక్రయిస్తున్నారు.

600 కోట్ల విలువైన భూములు.. అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని పిగ్లీపూర్ గ్రామంలోని సర్వేనంబర్ 17లోగల సుమారు 600 కోట్ల విలువచేసే 188 ఎకరాల ప్రభుత్వ భూమి అధికారుల దనదాహానికి కర్పూరంలా కరిగిపోయింది. ఈ భూమి హైదరాబాద్, విజయవాడ రహదారికి అతిసమీపంలోని బాటసింగారం పండ్ల మార్కెట్ పక్కనే ఉంది. 75 ఎకరాల భూదాన్ భూమి, 61ఎకరాల ఖారీజుఖాతా సర్కారీ భూమి, 53 ఎకరాల సీలింగ్ భూమి ఉంది. ఈ భూమికి ఎకరాకు బయటి మార్కెట్‌లో రెండు నుంచి మూడుకోట్ల ధర పలుకుతుంది. కానీ, ఈ భూమి అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్‌గా వచ్చిన ప్రతి ఒక్కరూ పట్టా భూమి మాదిరిగా ప్రభుత్వ భూమిని ధారాదత్తం చేశారు. తాజాగా ఇటీవల శంషాబాద్‌లో ఏసీబీ అధికారులకు పట్టుబడిన ఓ తహసీల్దార్ కూడా ఈ భూములను రిజిస్ట్రేషన్ చేశారు. సుమారు 8ఎకరాల ప్రభుత్వ భూమిని ఇతరులకు రిజిస్ట్రేషన్ చేయటం చర్చనీయాంశంగా మారింది.

అందినకాడికి దోచుకున్న అధికారులు.. పిగ్లీపూర్ గ్రామంలోని సర్వేనంబర్ 17లో ఉన్న ప్రభుత్వ, సీలింగ్, భూదాన్ భూములను అధికారులు అందినకాడికి దోచుకుని ఇతరులకు కట్టబెట్టారు. ఈ బూమి విలువ ప్రస్తుత మార్కెట్‌లో ఐదువందల కోట్లకు పైగా ఉంటుంది. ఈ సర్వేనంబర్‌లో మొత్తం 386 ఎకరాలు ఉండగా....180 ఎకరాల పట్టా భూమిగా ఉంది. మరో 188 ఎకరాలు ప్రభుత్వ, భూదాన్, సీలింగ్ భూములున్నాయి. ప్రస్తుతం ఈ భూమిలో ఎక్కడ ఖాళీ లేకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్లాట్లుగా మార్చి విక్రయించారు. ఈ భూముల రిజిస్ట్రేషన్ వ్యవహారంలో అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్‌గా పనిచేసిన వారు ప్రతి ఒక్కరూ అందినకాడికి దోచుకుని రిజిస్ట్రేషన్లు చేశారు. ప్రస్తుతం హుడా చైర్మన్‌గా ఉన్న వెంకట్‌రెడ్డి మాత్రం ఆ భూముల రిజిస్ట్రేషన్ విషయంలో దూరంగా ఉన్నారు. దీంతో ఈ భూములు పూర్తిగా అధికారుల ధనదాహానికి కరిగిపోయాయని చెప్పటంలో సందేహం లేదు. తాజాగా, ఈ భూమిని కొత్తగా మరో రియల్టర్ ప్లాట్లుగా మార్చి విక్రయిస్తున్నాడు. ఈ భూమి విషయంలో అధికారులు నోరు మెదపడంలేదు.

కోర్టుల ద్వారా అధికారులకు అడ్డుకట్ట.. రియల్ ఎస్టేట్ వ్యాపారులు కోర్టులను ఆశ్రయించి భూముల వ్యవహారంలో తలదూర్చవద్దని అధికారులకు వ్యతిరేకంగా ఆర్డర్లు తీసుకువచ్చారు. దీంతో ఈ భూముల్లోకి అధికారులెవరూ రావద్దంటూ అడ్డుకట్ట వేసి రియల్టర్లు ఇష్టానుసారంగా భూములను పంచేస్తున్నారు.ఈభూముల వ్యవహారంలోప్రభుత్వం,ఉన్నతాధికారులుజోక్యంచేసుకోకపోవడం శోచనీయం

పశ్చిమాసియా సంక్షోభంలోనూ- భారత్ ఆర్థికవృద్ధి బలంగా ఉంది

పశ్చిమాసియాలో సంక్షోభం కొనసాగుతున్నప్పటికీ, భారత్ ఆర్థిక వృద్ధి బలంగా ముందుకు సాగుతోందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. నిరంతరాయంగా శిలాజ ఇంధనాలపై (ఫాసిల్ ఫ్యూయెల్స్) అతిగా ఆధారపడటం వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతోందని వ్యాఖ్యానించారు. ఇంధన భద్రత భవిష్యత్తు అంతా క్లీన్ ఎనర్జీలోనే (స్వచ్ఛ ఇంధనం) దాగి ఉందని ఆయన స్పష్టం చేశారు. దిల్లీలోని భారత్ మండపం

పటాన్ చెరువు పారిశుధ్య నిర్వహణలో మరో ముందడుగు.. ప్రజారోగ్యానికి పెద్దపీట.. మాద్రి పృథ్వీరాజ్

పటాన్ చెరువు అమీన్‌పూర్ పరిధిలో పారిశుధ్య నిర్వహణను మరింత పటిష్టం చేసేందుకు రూ.12 కోట్లతో 10 స్వీపింగ్ మిషన్లు, 10 టిప్పర్ల కొనుగోలు చేయడం అభినందనీయం





సమస్త ప్రక్షాళనం సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ ఎస్ రాజు 2 నవంబర్ 2026ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చొరవతో, తోషిబా పరిశ్రమ అందించిన జూ= నిధులతో ఆధునిక పారిశుధ్య వాహనాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా కీలక అడుగు పడిందిపటాన్ చెరువుమైత్రి మైదానంలో నిర్వహించిన వాహనాల ప్రారంభోత్సవ కార్యక్రమం పట్టణ పరిశుభ్రతకు మరింత ఊతమివ్వనుంది. పెరుగుతున్న జనాభా, విస్తరిస్తున్న కాలనీలకు అనుగుణంగా ప్రతి డివిజన్‌లో అవసరమైన పారిశుధ్య వాహనాలు, సిబ్బందిని అందుబాటులో ఉంచడం ఎంతో అవసరం

పరిశుభ్రమైన పరిసరాలు.. ఆరోగ్యవంతమైన సమాజం.. అభివృద్ధి చెందిన పటాన్చెరు! పారిశుధ్య నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం కూడా కీలకం. ప్రతి ఒక్కరూ చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా, పారిశుధ్య సిబ్బందికి సహకరిస్తూ మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాంఈ కార్యక్రమంలో పటాన్చెరువు మాజీ కార్పొరేటర్ కుమార్ యాదవ్ గారు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ గారు, తోషిబా డైరెక్టర్, మేనేజర్, రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ అంజయ్య, గారు, భారత్ నగర్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి గారు, అమీన్పూర్ జిహెచ్ఎంసి, పటాన్ చెరువు డిప్యూటీ కమిషనర్లు, ఏఈ, వివిధ స్థాయి అధికారులు, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



పెళ్లి విందులో ఫుడ్ పాయిజనింగ్- ‘కొత్త జంట’ సహా 27 మందికి అస్వస్థత



మహారాష్ట్రలో పెళ్లి విందులో కల్తీ ఆహారం కలకలం రేపింది. పెళ్లి వేడుకలో విందు భోజనం చేసిన అతిథులు అస్వస్థతకు గురయ్యారు. ఫుడ్ పాయిజయిన్ కావడం వల్ల నవదంపతులు సహా మొత్తం 27 మంది వాంతులు, విరేచనాలతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరారు. ప్రస్తుతం బాధితులందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు.

అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం, ముంబయిలోని భాండుప్‌లో పెళ్లి జరిగింది. ఆ వేడుకకు హాజరైన పలువురు భోజనం చేసిన తర్వాత అస్వస్థకు గురయ్యారు. ఇంటికి తిరిగి వెళ్లిన కొద్దిసేపటికే కొందురికి వాంతులు, విరేచనాలు మొదలయ్యాయని బాధితుల బంధువులు తెలిపారు. ఆ తర్వాత మరికొందరిలోనూ ఇవే లక్షణాలు కనిపించడంతో వారిని ఆస్పత్రికి తరలించారు. మొత్తం 27 మంది ఆస్పత్రిలో చేరారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని మహారాష్ట్ర ఆహార, ఔషధ పరిపాలన విభాగం కమిషనర్ తుకారాం ముండే, ముంబయి పోలీసులను వరుడి బంధువు కోరారు. ఘటనపై స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.


అందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే

రాత్రి 11.40 గంటల సమయంలో బాధితులు ఆసుపత్రికి వచ్చినట్లు ఎంటీ అగర్వాల్ మున్సిపల్ జనరల్ ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ కైలాశ్ మార్స్కోలే తెలిపారు. వివాహ వేడుకలో ఆహారం తీసుకున్న తర్వాత అజీర్ణం, వాంతులు, విరేచనాల సమస్యలు తలెత్తినట్లు వివరించారు. ఆసుపత్రిలో చేరిన 27 మందికీ వైద్య సేవలు అందిస్తున్నామని, ప్రస్తుతం అందరి పరిస్థితి నిలకడగా ఉందని స్పష్టం చేశారు. మొత్తం 27 మంది బాధితులు ఆస్పత్రిలో చేరినట్లు చిన్నారులు, 11 మంది మహిళలు, తొమ్మిది మంది పురుషులు ఉన్నట్లు ఆయన వెల్లడించారు. మిగిలిన బాధితుల వివరాలను ఆయన ప్రకటనలో స్పష్టంగా పేర్కొనలేదు.ఈ ఘటనపై వరుడి బంధువు ఒకరు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాడు. తన బావమరిది వివాహ వేడుకలో భోజనం చేసిన తర్వాత ఇంటికి చేరుకున్న అతిథుల్లో మొదట మహిళలు అస్వస్థతకు గురయ్యారని తెలిపాడు. ఆ తర్వాత క్రమంగా 30 నుంచి 40 మంది వరకు ఇదే తరహా లక్షణాలతో బాధపడినట్లు ఆరోపించాడు. వివాహ విందులో వడ్డించిన ఆహారంలో ఏదో సమస్య ఉండటం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని, క్యాటరింగ్ సిబ్బంది నిర్లక్ష్యమే ఇందుకు కారణమని ఆయన ఆరోపించాడు. అయితే ఆహారం కలుషితమైందా? అస్వస్థతకు అసలు కారణం ఏమిటి? అనే విషయాలు అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది.

జాతరలో స్నాక్స్ తిని 102 మందికి అస్వస్థత

ఇటీవల ఉత్తర్‌ప్రదేశ్‌లో జరిగన జాతరలో కూడా ఇలాంటి ఘటనే జరిగింది. అమేఠీ జిల్లా కొట్వా గ్రామంలో జరిగిన జాతరలో కచోరీలు, టిక్కీలు తిని దాదాపు 102 మంది అస్వస్థతకు గురయ్యారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. జాతరలో స్నాక్స్ తిన్న తర్వాత పిల్లలు, పెద్దలు వాంతులు, విరేచనాల బారిన పడ్డారని గ్రామ సర్పంచ్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అన్షుమన్ సింగ్ సమాచారం ఇచ్చారు. వెంటనే గ్రామానికి వైద్య బృందాన్ని పంపి 39 మంది పిల్లలు, 63 మంది పెద్దలతో సహా మొత్తం 102 మందికి చికిత్స అందించారు. తీవ్రమైన వాంతులతో ఇబ్బంది పడుతున్న 10 మంది పిల్లలు, ఏడుగురు పెద్దలతో కలిపి మొత్తం 17 మందిని తిలోయ్‌లోని మెడికల్ కాలేజీకి తరలించారు. జాతరలో ఫుడ్ స్టాల్ ఏర్పాటు చేసిన రాజ్‌కుమార్, వంట నూనె సరఫరా చేసిన శివకుమార్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌పీ శరవణన్ తెలిపారు. ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ మిథున్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 275తో పాటు ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్ లోని సంబంధిత నిబంధనల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

ఎస్సీ గురుకులాల్లో నూరుశాతం ఎఫ్ఆర్ఎస్ అమలు చేయాలి



సమస్త ప్రక్షాళనం సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ ఎస్ రాజు 2 నవంబర్ 2026ఎస్సీ గురుకులాల్లో విద్యార్థులకు నూరుశాతం ఫేసియల్ రికగ్నిషన్ సిస్టమ్ (ఎఫ్ఆర్ఎస్)ను అమలు చేయాలని సొసైటీ కార్యదర్శి రవి నాయక్ తెలిపారు. గురుకులాల్లో చదు వుతున్న 1.44 లక్షల మంది విద్యార్థులకు రెండో జత యూనిఫాం అందజేయాలని ఆదేశించారు. విద్యార్థు లకు పంపిణీ చేయాల్సిన కిట్ పెండింగ్ వస్తువులను సోమవారానికి అందించి, నివేదికలు పంపించాలని సూచించారు. ఆదివారమిక్కడ జోనల్ అధికారులు, జిల్లా సమన్వయకర్తలు, ప్రిన్సిపాళ్లతో నిర్వహించిన జూమ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గురు కులంలో అవసరానికి మించి సామగ్రి ఉంటే.. కొరత ఉన్నచోట సర్దుబాటు చేయాలన్నారు

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బోరు వేయకుండా ఆపిన తహసిల్దార్ అశోక్ తన సిబ్బంది





జిల్లా కలెక్టర్ గారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి ఆదేశాల మేరకు, ఆర్ఐ మరియు జిపిఓ (ూూ)లు అందరూ వ్యవసాయ క్షేత్రాలలో మరియు సమీపంలోని చెరువులలో కొత్త బోర్లు తవ్వకుండా చూసుకోవాలి. వాల్టా చట్టం ప్రకారం ఇలాంటివి జరుగుతుంటే స్వాధీనం చేసుకోవాలిప్రస్తుత నీటి సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ఆదేశాలు జారీ చేయబడ్డాయి. అందువల్ల, జిపిఓ లు మరియు ఆర్ఐలు అందరూ అవసరమైన చర్యలను కఠినంగా తీసుకోవాలి. ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం కనపడినా దానిని చాలా తీవ్రంగా పరిగణిస్తాము.
తహసీల్దార్ అశోక్

ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి తనే సతాగా కళ్యాణ లక్ష్మి కోసం గ్రామస్తుల దగ్గరకు వెళ్లిన కొండాపూర్ మండలం తహసీల్దార్ అశోక్





సమస్త ప్రక్షాళనం సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ ఎస్ రాజు 2 నవంబర్ 2026కొండాపూర్ మండలం తహసిల్దార్ సిహెచ్ గోపులారం కొండాపూర్ తేర్పుల్ గ్రామాలలో కళ్యాణ లక్ష్మి పత్రాలను పరిశీలించారు గ్రామ గ్రామాన తనే స్వయంగా వెళ్లి పేదలకు న్యాయం జరిగే విధంగా కొండాపూర్ మండలంలో నాలుగైదు గ్రామాలలో నేడు కొనసాగించారు జి పి ఓ లు ఆర్ ఐ పరిశీలన ఎట్లా ఉన్నదని తనే స్వయంగా గ్రామ గ్రామాన పర్యటించారు ప్రజల దగ్గరకు వెళ్లి ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా లేదా అని తనే స్వయంగా తెలుసుకున్నారు

పాఠశాలలో విద్యార్థులకు అల్పాహార పథకం ప్రారంభించిన సర్పంచ్ ప్రమీల



సమస్త ప్రక్షాళనం హత్నూర సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని నస్తీపూర్ గ్రామంలో సోమవారం ప్రాథమిక పాఠశాలలో అల్పాహార పథకాన్ని సర్పంచ్ ప్రమీల సాయిలు ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పల్లెల్లో కూలీ పనులు చేసుకునే తల్లులు పిల్లలకు అల్పాహారం ఇవ్వకపోవడం చేత అర్థాకలితో విద్య మీద శ్రద్ధ లేకపోవడం వల్ల చదువులో వెనుకబడడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన ఆరోగ్యం కోసం ఆహారం అంతే ముఖ్యమని భావించి ఈ అల్పాహార పథకం మొదలు పెట్టిందన్నారు. ప్రధానోపాధ్యాయులు లోకనాధం మాట్లాడుతూ 1వ రోజు దోష, చట్నీ సాంబార్,2వ రోజు మిల్లెట్ ఇడ్లీ, సాంబార్,3వ రోజు పూరీ,మిక్స్‌డ్ వెజ్ కర్రి 4వ రోజు బోండా, చట్నీ సాంబార్ 5వ రోజు ఇడ్లీ, చట్నీ సాంబార్ 6వ రోజు ఉక్మా, చట్నీ సాంబార్ ఇస్తామన్నారు.చదువులో రాణించాలంటే ప్రతి రోజు పిల్లలను బడికి తల్లిదండ్రులు తప్పకుండా పంపించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహేందర్, కార్యదర్శి యాదయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ సాయిలు, ప్రధానోపాధ్యాయులు లోకనాధం, ఉపాధ్యాయులు నరేష్, లక్ష్మీ బాయి, బాలమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

మహమ్మదాపూర్‌లో రెండు బోర్లు సీజ్.. తహసీల్దార్ అశోక్..



సమస్త ప్రక్షాళనం కొండాపూర్ మండల పరిధిలోని మహమ్మదాపూర్ గ్రామంలోని సర్వే నంబర్ 116లో ఉన్న అంకుర వెంచర్ ప్రాంగణంలో అధికారులు రెండు బోర్లను సీజ్ చేశారు. ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్న నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. నీటి వనరుల దుర్వినియోగాన్ని అరికట్టి, భూగర్భ జలాలను పరిరక్షించడమే లక్ష్యంగా అధికారులు ఈ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా బోర్ల వినియోగంపై పరిశీలన చేపట్టి సీజ్ ప్రక్రియను పూర్తి చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ అశోక్, ఆర్ఐ, జీపీలు పాల్గొన్నారు.

రైతుల ధాన్యం కొనుగోళ్లలో జాప్యం సహించేది లేదు

రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి.. బోనస్ బకాయిలను వెంటనే చెల్లించాలి

కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి..

అధికారులకు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు సూచన





సమస్య ప్రక్షాళనం– సదాశివపేటరైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అధికారులకు సూచించారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని స్పష్టం చేశారు.సదాశివపేట మండలం పెద్దాపూర్ రైతు వేదికలో నందికంది పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం సంగారెడ్డి మండలం నాగపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో రైతులందరికీ సమాన ప్రాధాన్యత కల్పించాలని, దళారీ వ్యవస్థకు తావులేకుండా నేరుగా రైతుల నుంచే ధాన్యం సేకరించాలని సూచించారు. ప్రతి క్వింటాల్ సన్న ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన రూ.500 బోనస్‌ను తప్పనిసరిగా అందించాలని, గత ఏడాది నుంచి పెండింగ్‌లో ఉన్న బోనస్ బకాయిలను సైతం వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ కోతలు, పంట రుణాలు, ఎరువుల కొరత వంటి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరినట్లు వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడా గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచడంతో పాటు ధాన్యం రవాణాలో ఎలాంటి జాప్యం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.రైతు బాగుంటేనే రాష్ట్రం, దేశం బాగుంటాయని పేర్కొన్న ఎమ్మెల్యే గారు ... రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర, ప్రభుత్వ ప్రోత్సాహకాలు సకాలంలో అందేలా చూడాలని అన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా కొనుగోళ్ల ప్రక్రియలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రాముగోపాల్, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు, చక్రపాణి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధీర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, సుధాకర్, లక్ష్మారెడ్డి, సర్పంచ్ అశోక్ గౌడ్, రాజు, మనీష్ గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

దీపావళి రోజు బాణాసంచా కాల్చేందుకు సుప్రీంకోర్టు అనుమతి- రాత్రి 8-10గంటల వరకు మాత్రమే!



దీపావళి పండగ సందర్భంగా దిల్లీ-చీజ= ప్రాంతంలో పర్యావరణ హిత బాణాసంచా కాల్చేందుకు సుప్రీంకోర్టు అనుమతించింది. కేవలం నవంబర్ 7, 8 తేదీల్లో అది కూడా ఉదయం 6నుంచి 7గంటల వరకు, మళ్లీ సాయంత్రం 8నుంచి 10గంటల మధ్య మాత్రమే హరిత టపాసులు పేల్చుకోవాలని స్పష్టంచేసింది. ఆస్పత్రులు, నర్సింగ్‌హోమ్‌లు, విద్యా సంస్థలు, వృద్ధాశ్రమాలు, ప్రాథమిక, జిల్లా ఆరోగ్య కేంద్రాలతోపాటు సైలెన్స్ జోన్‌లుగా నోటిఫై చేసిన అన్ని ప్రాంతాలకు 300 మీటర్ల పరిధి లోపు ఎలాంటి క్రాకర్స్ పేల్చడానికి అనుమతి లేదని సుప్రీంకోర్టు పేర్కొంది. బేరియంతో తయారైన బాణాసంచాతో పాటుగా గ్రీన్‌క్రాకర్స్‌గా ధ్రువీకరించని బాణాసంచా విక్రయాలను ఎట్టిపరిస్థితుల్లో జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని స్పష్టంచేసింది. అలాగే హండ్రెడ్ వాలా, తౌజండ్ వాలా వంటి టపాసులను పేల్చకుండా చూడాలని ఆదేశించింది. నవంబర్ 9 నుంచి టపాసులపై మళ్లీ పూర్తి స్థాయి నిషేధం అమల్లోకి వస్తుందని పేర్కొంది.

'కాలుష్యంపై ఎప్పటికప్పుడు సమీక్ష జరగాలి'

గతంలో తాము ఇచ్చిన ఆదేశాల ప్రకారం అధికారులు తీసుకున్న చర్యలు ఆశించిన ఫలితాలను ఇవ్వలేదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. సమస్య అంతా కోర్టు ఆదేశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయడంలోనే ఉందని, సంబంధిత అధికారులు, విభాగాల మధ్య మెరుగైన సమన్వయం ఉండాలని కోర్టు అభిప్రాయపడింది. పండుగ సీజన్‌లోనే కాకుండా, ఆ తర్వాత కూడా పర్యావరణ కాలుష్యం, దాని పర్యవసాన ప్రభావాలపై ఎప్పటికప్పుడు సమీక్ష జరగాలని పేర్కొంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి, దిల్లీ కాలుష్య నియంత్రణ కమిటీ నిర్వహించే వివిధ పర్యవేక్షణ కేంద్రాల నుంచి ఏక్యూఐ (ూూ×) డేటాను సేకరించాలని ధర్మాసనం పేర్కొంది. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించే దిశగా ప్రజారోగ్య అధికారులతో సహా సంబంధిత వర్గాల మధ్య మరింత చర్చ, సంప్రదింపులు జరపాలని న్యాయస్థానం అభిప్రాయపడింది.

"కాలుష్యం కారణంగా రోగుల సంఖ్యలో పెరుగుదల, అలాగే మరణాలు పెరగడం, వాటికి సంబంధించిన గణాంకాలను దిల్లీ-ఎన్‌సీఆర్ వ్యాప్తంగా ఉన్న ఆసుపత్రులు, ఆరోగ్య సంరక్షణ కేంద్రాల నుంచి సేకరించాలి. మానవులతో పాటు, ప్రతి జీవిలో, ప్రతి రూపంలోనూ జీవం ఉంటుంది. ప్రకృతిలోని గాలి, నీరు, అగ్ని, భూమి, ఆకాశం అనే పంచభూతాలను దేవుళ్లుగా భావించి పూజించే సంస్కృతి మనది. అందువల్ల ఏ మతాచారమైనా ఈ ఉన్నతమైన ఆలోచనలకు అనుగుణంగానే ఉండాలి" అని న్యాయస్థానం పేర్కొంది. పటాకులు కాల్చడం అనేది పండుగ వేడుకల్లో భాగంగా మారినప్పటికీ, అది గాలి, ధ్వని కాలుష్యానికి కారణమవుతుందని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ అనియంత్రిత పద్ధతి వల్ల పటాకులు కాల్చేవారితో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా చిన్న పిల్లలు, దివ్యాంగులు, వృద్ధులు తీవ్రంగా ప్రభావితమవుతున్నారని హెచ్చరించింది.

నటి దియామీర్జా ఉన్న దీపావళి వీడియో తొలగింపు

ఇదిలా ఉండగా, పర్యావరణహితంగా దీపావళి పండగను చేసుకోవాలంటూ బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ ఓ ప్రచార వీడియోను పోస్టు చేసింది. అందులో సినీనటి దియామీర్జా నటించిన దీపావళి ప్రకటన వివాదానికి దారితీసింది. దీనితో ఆ వీడియోను బీఎంసీ తొలగించింది. బీఎంసీ పోస్టు చేసిన వీడియోల్లో, కాలుష్యానికి దూరంగా ఉండాలంటూ నటి ప్రజలను అభ్యర్థించారు. దీనిపై బీజేపీ నాయకుడు అమిత్ సతమ్ అభ్యంతరం వ్యక్తంచేశారు. దీపావళి పండగను ఎలా చేసుకోవాలో ఎవరి దగ్గరా పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం లేదని ఆయన వ్యాఖ్యానించారు. దీపావళి పండగ దేశ సంస్కృతిలో ఒక భాగమని, దియాను ఉద్దేశించి ఆయన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఈ విషయంపై కాస్త వివాదం చెలరేగడంతో ఆ వీడియో బీఎంసీ సోషల్ మీడియా ఖాతాల నుంచి ఎలాంటి వివరణ ఇవ్వకుండా తొలగించింది. భారీ శబ్దాలు, వాయు కాలుష్యం లేకుండా దీపావళి చేసుకోవాలంటూ బీఎంసీ ఇటీవల అవగాహన ప్రచారం చేపట్టింది. అందులో కొన్ని వీడియోలను పోస్టు చేయగా, వాటిల్లో ఒకదానిలో దియామీర్జా నటించారు.

విమాన ప్రయాణికులకు ఊరట- ఫ్లైట్ ఛార్జీలపై కొత్త రూల్స్‌ను నోటిపై చేసిన కేంద్రం



క్రూడాయిల్, ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఏటీఎఫ్) ధరలు విపరీతంగా పెరుగుతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విమాన ప్రయాణీకులకు ఊరటనిచ్చేలా కొత్త విమానయాన నిబంధనలను నోటిపై చేసింది. అత్యవసర, అసాధారణ పరిస్థితుల్లో ప్రజా ప్రయోజనాల దృష్ట్యా విమాన టికెట్ల ధరల్లో జోక్యం చేసుకునేలా ఈ నియమాలు ప్రభుత్వానికి ప్రత్యేక అధికారాలను కల్పిస్తాయి.

ఎయిర్‌లైన్స్‌కు కేంద్రం ఆదేశాలు జారీ చేయొచ్చు!

'భారతీయ వాయుయాన్ అధినియం- 2026' కింద కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ విమాన టికెట్ ఛార్జీలకు సంబంధించిన నిబంధనలను తాజాగా నోటిపై చేసింది. ఈ నిబంధనల ప్రకారం అత్యవసర లేదా అసాధారణ పరిస్థితుల్లో ప్రజా ప్రయోజనాల దృష్ట్యా విమాన ఛార్జీలపై జోక్యం చేసుకునే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంటుంది. తమ జోక్యం అవసరమని కేంద్రం భావిస్తే విమాన ఛార్జీలపై ఎయిర్‌లైన్స్‌కు ఆదేశాలు జారీ చేయవచ్చు. ప్రభుత్వం జారీ చేసే ఇటువంటి ఆదేశాలు పరిస్థితులకు అనుగుణంగా ఉండాలి. అలాగే ఆ ఆదేశాలు కేవలం నిర్దిష్ట కాలపరిమితి వరకు మాత్రమే అమల్లో ఉంటాయి. నిబంధన 192 ప్రకారం, ఎయిర్‌లైన్స్ అన్నీ తమ నిర్వహణ వ్యయం ఆధారంగా టికెట్ ధరలను నిర్ణయించి, ఆ టారిఫ్ వివరాలను డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ)కు సమర్పించాల్సి ఉంటుంది.

వెబ్‌సైట్లు డిజిటల్ ప్లాట్‌ఫారమ్స్‌లో టికెట్ ధరలు

పారదర్శకతను నిర్ధరించడానికి, ప్రయాణికులకు సమాచారం అందించడానికి విమానయాన సంస్థలు తమ టికెట్ ఛార్జీలను వెబ్‌సైట్లు, ఇతర డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లలో ప్రచురించాలని కూడా ఈ కొత్త నిబంధనలు నిర్దేశిస్తున్నాయి. ఈ విమానయాన సంస్థలు నిర్దేశించిన ఛార్జీలను డీజీసీఏ పర్యవేక్షిస్తుంది. అలాగే టికెట్ ధరల విషయంలో పారదర్శకత అవసరాలను ఈ నిబంధనలు మరింత బలోపేతం చేస్తాయి. బుకింగ్ ప్రక్రియ సమయంలో ప్రయాణికులు చెల్లించాలిన బేస్ ఫేర్, పన్నులు, ఫీజులు, రద్దు ఛార్జీలు, రీఫండ్ షరతులు, ఇతర వర్తించే ఛార్జీల వివరాలను కూడా విడిగా ఎయిర్‌లైన్స్ స్పష్టంగా పేర్కొన్నాలి.1994లో భారత్ విమానయాన ఛార్జీల నిర్ధారణపై ఉన్న నియంత్రణలను సడలించింది. మార్కెట్ పరిస్థితుల ఆధారంగా టికెట్ ధరలను నిర్ణయించేందుకు విమానయాన సంస్థలను అనుమతించింది. సాధారణంగా విమానయాన సంస్థలు డిమాండ్, నిర్వహణ ఖర్చులు, బుకింగ్ సమయాన్ని బట్టి ఛార్జీలను నిర్ణయిస్తాయి. ప్రయాణికులకు వేర్వేరు ధరల శ్రేణులు అందుబాటులో ఉంటాయి. గతంలో ఉన్న ఎయిర్‌క్రాఫ్ట్ రూల్స్-1937లోని 135(4) నిబంధన ప్రకారం విమానయాన సంస్థలు అధిక టికెట్ ధరలు విధిస్తే వాటికి ఆదేశాలు అధికారం డీజీసీఏకి ఉండేది. కొత్తగా నోటిపై అయిన నిబంధన 192 ప్రకారం అసాధారణమైన లేదా అత్యవసర పరిస్థితుల్లో విమాన ధరలపై ఆదేశాలు జారీ చేసే ప్రత్యేక అధికారాలను కేంద్ర ప్రభుత్వానికి కల్పించారు.

సుప్రీంకోర్టులో పిల్ నేపథ్యంలో

కాగా, డిమాండ్ ఉన్న సమయాల్లో విమానయాన సంస్థలు టికెట్ ధరలను భారీగా పెంచడంపై ఇటీవలి కాలంలో ప్రయాణికుల్లో ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఇలా ఇష్టానుసారంగా టికెట్ ధరలు పెంచడంతో విమాన ప్రయాణం ఖరీదుగా మారుతోందని, వీటిని నియంత్రించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ధరల నిర్ణయంపై మరింత నిశిత పరిశీలన జరగాలని, పరిష్కార చర్యలు తీసుకోవాలని దేశ అత్యున్నత న్యాయస్థానానికి పిటిషనర్ విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్‌పై కొంతకాలంగా విచారణ జరుపుతోన్న సర్వోన్నత న్యాయస్థానం నిబంధనలు పాటించని ఎయిర్‌లైన్స్‌పై చర్యలు తీసుకోవాలని ఇటీవలే కేంద్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.

విమాన టికెట్ ధరలను నియంత్రించేందుకు ఉద్దేశించిన నూతన నిబంధనల విషయం కొలిక్కి వచ్చిందని, వీటికి పరిపాలనాపరమైన అనుమతులు కూడా లభించాయని సుప్రీంకోర్టుకు తెలిపింది కేంద్ర సర్కార్. వచ్చే రెండు వారాల్లో వాటిని నోటిపై చేస్తామని వెల్లడించింది. ఈ క్రమంలో తాజాగా విమాన టికెట్ రేట్లకు సంబంధించిన నిబంధనలను నోటిపై చేసింది.

Printed, Published and Owned by J BHASKER, and Printed at Sunday Printing Press, H.No.361, Bhagyalaxmi Colony, Quthbullapur, MEDCHAL MALKAJGIRI, Telangana- 500054. and Published from H.No.3-87, Gangaram, Marepalli, Kondapur, SANGAREDDY, TELANGANA - 502306.. Editor: J BHASKER. PRGI NO : TGTEL/25/A3369 Email: samastaprakshalanam@gmail.com. Phone No: 9959479375, 9398191920.